# GHOST STORY

1663లో నిర్మించబడిన 'డ్రూరీ లేన్ థియేటర్' ఎంతో ప్రఖ్యాతి చెందినది. అయితే భూతాలకు నిలయమనే పేరు కూడా ఈ థియేటర్‌కు ఉంది. ఏడు భూతాలు ఈ నాటకశాలను శాశ్వతస్థావరంగా వేసుకున్నాయి. వీటిలో ఒక భూతం 200 సంవత్సరాల నుండి ఇక్కడ ఉంటున్నది. మిగిలిన ఆరు భూతాలను కొత్త భూతాలని చెప్పవచ్చు. ఇవి వంద సంవత్సరాల నుండి ఇక్కడ ఉంటున్నాయి. ఈ ఏడు భూతాల్లో రెండు ప్రపంచ ప్రసిద్ధి గాంచినవి.

1950వ సంవత్సరం...

'డ్రూరీలేన్ థియేటర్'లో ప్రసిద్ధి చెందిన నాటకం 'ఓక్లహోమా' ప్రదర్శించబడుమన్నది. ఈ డ్రామాలో 'బెట్టీ జోన్స్' అనే ప్రముఖ నటీమణి నటిస్తున్నది. సాధారణంగా ఈమె సీరియస్ పాత్రలు ధరిస్తుండేది. కాని ప్రస్తుత నాటకంలో ఈమె ఒక హాస్యపాత్రను పోషిస్తున్నది. హాస్య పాత్రలను కూడా ధరించి ప్రేక్షకులను మెప్పించగలననే ఛాలెంజ్‌తో ఈమె ఈ పాత్రను ఎన్నుకున్నది. కాని అదేం దురదృష్టమో, ఎంత ప్రయత్నం వేసినా ఆమె నటనకు ప్రేక్షకుల నుండి రెస్పాన్స్ రావటం లేదు. ఆమె డైలాగులకు వాళ్ళు నవ్వటం లేదు. ఆ పాత్ర పోషణలో తను విఫలం అయ్యానని గ్రహించటానికి 'బెట్టీ'కి ఎక్కువ సేపు పట్టలేదు.

సడన్‌గా...

తననెవరో మృదువుగా ముందుకు నెడుతున్నట్లు ఆమె గుర్తించింది. ఆ అదృశ్యశక్తి ఏమిటో ఆమెకు అర్థంకాలేదు. అయితే అనుభవమున్న నటి కావటంతో తన మొహంలో ఎటువంటి భయాన్ని వ్యక్తపరచకుండా ఆమె సంభాషణలు చెప్పటం మొదలుపెట్టింది. ఉన్నట్టుండి ప్రేక్షకులు ఆమె నటనకు నవ్వుల వర్షం కురిపించసాగారు. బెట్టీని అదృశ్యవ్యక్తి ముందుకు నెట్టడం వల్ల ఏర్పడ్డ కదలికలను వాళ్ళు నటనలో భాగంగా భావించి నవ్వటం మొదలుపెట్టారు. ఆమె డైలాగ్స్ చెబుతున్నప్పుడు అదృశ్యశక్తి ఆమె చేతులను సరిచేస్తే, ఆమె మెడను ఒకవైపు నుండి రెండో వైపుకు మృదువుగా తిప్పాడు. ఈ చర్యలు ప్రేక్షకులకు మరింత నవ్వు పుట్టించాయి. ప్రేక్షకులు ఆమె హాస్యనటనకు నీరాజనం పట్టారు. కాని 'డ్రూరీ లేన్ థియేటర్'లో భూతాలున్నట్లుగా మిస్




Edited Printed and Published by D. BHEEM REDDY for Kakatiya Publications, 5-8-55/A, Nampally Station Road, Hyderabad-500 00*, Phone: 201181. Madras Office: 149, Hobibullah Road, Plot No: 7, T.Nagar, Madras-600 017, Phone:8252940, Printed at M/s CARD BOX COMPANY, Offset Printers, Nampally Station Road, Hyderabad-500 001, Phone: 201718.

# మహోవాది హనుమంతరాయులు

జోన్స్‌కు తెలియదు. క్లిష్టపరిస్థితిలో ఒక భూతం తనకు సహాయం చేస్తుందని ఆమె కలలో కూడా ఊహించలేదు.

కొద్దిసేపటి తరువాత 'లింగ్ అండ్ ఐ' అనే డ్రామాలో పాల్గొనే గాయకుల నైపుణ్యాన్ని పరీక్షించటానికి ఒక టెస్ట్ మొదలైంది. 'డొరన్ డ్యూక్' అనే గాయని కూడా ఈ టెస్ట్‌లో పాల్గొన్నది. ఆమె పేరు పిలిచినప్పుడు, అదృశ్యవ్యక్తి ఒకరు ఆమెను స్టేజివైపుకు నెమ్మదిగా నెట్టారు. ఈ అదృశ్య వ్యక్తి, టెస్ట్ జరుగుతున్నంతసేపు ఆమె చెయ్యి పట్టుకొని పక్కనే ఉంది, ఆమెను ప్రోత్సాహపరిచింది. దీని ఫలితంగా ఆమె ఉత్తమగాయనిగా ప్రకటించబడి, డ్రామాలో పాడటానికి సెలక్టయింది. ఈ రకమైన సంఘటనలు ఈ థియేటర్‌లో గత మూడు వందల సంవత్సరాలుగా జరుగుతున్నాయి. నాటక చరిత్రలో విఖ్యాతుడైన 'డబ్ల్యు. జె. మెక్‌క్వీన్' అభిప్రాయం ప్రకారం ప్రసిద్ధ హాస్య నటుడు 'జోగ్రిమాల్డి'కి చెందిన భూతం ఈ థియేటర్‌లో నివసిస్తున్నది. ఇతడు 1828లో నాటకరంగం నుండి విరమించుకున్నాడు. ఇతడి ఆఖరి నాటకం 1828, జూన్ 27వ తేదీన ప్రదర్శించబడింది. ఆ సమయంలో అతడు తన తోటి నటీనటులలో తన ఆత్మశాశ్వతంగా ఆ థియేటర్‌లోనే ఉండిపోయి, కొత్త నటులను ప్రోత్సహిస్తూ ఉంటుందని అన్నాడు. బహుశ, అతడి ఆత్మ తన వాగ్దానాన్ని నిలబెడుతుండవచ్చు. చాలాసార్లు, నటులు తమ పాత్ర పోషణలో ఇబ్బంది ఫీలయినప్పుడు, 'గ్రిమాల్డి' భూతం వారికి సాయపడింది.

ఈ థియేటర్‌కు చెందిన మేకప్ రూంలో ఆర్టిస్టులు ఎన్నోసార్లు ఒక భయంకరమైన దృశ్యాన్ని చూసారు. ఇక్కడ 'ఛార్లెస్ మెక్‌క్వీన్' అనే నటుడు ఆవేశంలో తోటి నటుడ్ని హత్యచేసాడు. ఈ సంఘటన 200 సంవత్సరాల క్రితం జరిగింది. ఈ మేకప్ రూంను ఉపయోగించుకొనే నటుల కళ్ళ ముందర ఈనాటికి హత్య జరిగిన సంఘటన యావత్తూ ప్రత్యక్షమవుతున్నది. గ్రీన్ రూమ్‌లో లైటు దగ్గర మరణించినట్లుగా పడి ఉన్న ఒక భూతాకారాన్ని చూసి చాలా మంది వణికిపొయ్యారు. నటీమణులు ఈ మేకప్ రూంను ఉపయోగించుకోవటానికి ఇష్టపడకపోవడంతో వారికి వేరే మేకప్ రూంఏర్పాటు చెయ్యబడింది. హాస్యనటుడు 'డాన్‌లినో' భూతం కూడా తరచుగా ఈ థియేటర్‌లో కనిపిస్తుండేది. మరొక సీనియర్ భూతం పాతకాలపు బ్రౌన్ సూట్ ధరించి కనిపిస్తుండేది. ఇతడు ఎత్తుమడమల బూట్లు, త్రికోణాకారపుటోపీ ధరిస్తుండేవాడు. ఈ భూతం థియేటర్ గోడలో ఒక వివర నుండి బయటకు వచ్చి ఎదురుగా ఉన్న గోడలోకి మాయమవుతుండేది. ఈ భూతం గోడలోంచి బయటకు వచ్చి సీట్ల వరుసల మధ్యగా నడుచుకుంటూ అవతలి వైపుకు వెళ్ళిపోయేది. ప్రేక్షకులెవరైనా అడ్డం వస్తే వెంటనే మాయమైపోయి అవతలి వైపున ప్రత్యక్షం అయ్యేది.


ఈ సంఘటన ఎక్కువగా మధ్యాహ్నం ప్రదర్శనలప్పుడు జరిగేది. ఈ భూతం 1960 సంవత్సరంలో చివరిసారిగా కనిపించింది. ఈ థియేటర్ 1838వ సంవత్సరంలో రిపేరు చేయించబడింది. పనివాళ్ళు గోడలో ఒకచోట బోలుగా ఉందని భావించి తవ్వగా అక్కడ ఒక అస్థిపంజరం, అందులో దిగేసిఉన్న కత్తి కనిపించాయి.

గోధుమరంగులో ఉన్న గుడ్డపేలికలు కూడా అస్థిపంజరాన్ని అంటిపెట్టుకొని ఉన్నాయి. థియేటర్ గత చరిత్ర తెలిసినవారు ఆ అస్థిపంజరం, పూర్వం థియేటర్ మేనేజర్‌గా ఉన్న 'క్రిస్టఫర్ రిక్' చేతిలో మరణించిన అభాగ్యుడిదిగా భావించారు. గోధుమరంగు సూట్ భూతం బాల్కనీలో ఎక్కువగా కనబడటంవల్ల ప్రతి పున్న రోజుల్లో అది బాల్కనీ ప్రేక్షకులకు సేవలందిస్తుండవచ్చు.

# పిప్లి కళ జగత్ ప్రసిద్ధం — కళాకారులకు దారిద్ర్యం!

ఒరిస్సా రాష్ట్రంలోని ''పిప్లి'' అనే ఓ చిన్న కుగ్రామం 'ఎప్లిక్' అనే కళకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది.

భారతదేశంలో ప్రసిద్ధి చెందిన పుణ్య క్షేత్రాలు బద్రి, కేదారం, పూరి, ద్వారకా, రామేశ్వరాలు. ఒరిస్సా సమీపంలో వున్న 'పూరి' జగన్నాథ



పుత్సవానికి ప్రసిద్ధి చెందింది. ఇక్కడ నుండి 20 కి.మీ దూరంలో 'పిప్లి' అనే చిన్న కుగ్రామం వుంది. ఈ గ్రామంలో వస్త్రాల మీద రంగురంగుల తుండుగుడ్డలను అతి విన్యాస పూర్వకంగా కుడుతుంటారు. దీన్ని 'ఎప్లిక్' కళ అని అంటారు. పిప్లి గ్రామం 'ఎప్లిక్' కళకు జగత్ ప్రసిద్ధిగాంచడంతో ఇప్పుడు దాన్ని పిప్లికళ అనే పిలుస్తున్నారు.

ఒరిస్సా హస్తనైపుణ్య పనులకు ప్రఖ్యాతి. అక్కడి దేవతలయిన జగన్నాథ, బలరామ, సుభద్రలు కూడా జనపద ఫక్కీలో వున్నారు. సంబలపురంలోని బత్త చీరలు, ఇకతా చీరలు, కోరాపట్ జిల్లాలో ఆదివాసులు రేష్మ నుండి నేసే బమిక్ హై చీరలు, ప్రసిద్ధి చెందినవి. ఈ చీరల రంగుల విన్యాసం విశిష్టమైనవి. ఇలా ఒరిస్సా హస్తనైపుణ్య పనులకు ప్రఖ్యాతి గాంచింది.

పిప్లికళ దేవతల పుత్సవాలకు, పూజలకు సంబంధించినది. క్రమంగా ఈ కళ రాజ దర్బారుకు వ్యాపించింది. బ్రిటిష్ కాలంలో ఈ హస్తనైపుణ్య పనులకు దారిద్ర్యము సంభవించింది. ఇటీవల ఈ కళ తిరిగి పెద్ద వ్యాపార రీతిన వ్యాపిస్తోంది. శ్రీలంకా, మలేషియా, ఇండోనేషియా, గోవా, మొదలగు ప్రాంతాలకు ఈ కళ విస్తరించింది.

తొలుత పిప్లి కళను దర్జీ కుటుంబాలు కుల వృత్తిగా కలిగి వుండేవి. ఇప్పుడు అన్ని కులాల వారు ఈ కళను వ్యాపారంగా సాగిస్తున్నారు. అయితే దీనికి సంబంధించిన నిజమైన కళాకారులు పేద పరిస్థితులనే అనుభవిస్తున్నారు. దీనితో వ్యాపారస్తులు, మధ్య దళారులు భారీ ఎత్తున డబ్బు గడిస్తున్నారు. ఒక పిప్లి వస్త్రం ఖరీదు అమెరికాలో 600 డాలర్లు. కాని కళాకారునికి లభించేది 100 రూపాయలు మాత్రమే.

ఇప్పుడు ఢిల్లీ, కలకత్తా మొదలగు మహానగరాలలో కూడా రహదారులలో పిప్లి వస్త్రాలను అమ్ముతున్నారు. వీటినిప్పుడు తెరలకు, సోఫాలకు, తలదిండ్ల కవర్లగ్గాను వుపయోగిస్తున్నారు.

—కీర్తి